www.aknu.edu.in
nannayavani@aknu.edu.in
nannayanewstv
Adikavi Nannaya University
9701293231

విశ్వవిద్యాలయ స్థాయి తొలి తెలుగు వార పత్రిక

# నన్నయ వాణి

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

గౌరవ సంపాదకులు
ఆచార్య మొక్కా జగన్నాథరావు
ఉపకులపతి

ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కుల సచివులు

సంపాదకులు
డా.తలారి వాసు, సహాయాచార్య, తెలుగు శాఖ
పువ్వల ఆనంద్, ప్రజా సంబంధాల అధికారి, కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 2 | సంచిక : 41 | 18-07-2022 | పుటలు : 4

## నన్నయలో ఐ.ఎస్.ఓ.ఐ స్టూడెంట్ ఛాప్టర్ ప్రారంభం

**14.07.22 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, డిపార్టమెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్టుమెంటేషన్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో "ఇన్స్టుమెంటేషన్ సొసైటి ఆఫ్ ఇండియా (ఐ.ఎస్.ఓ.ఐ) స్టూడెంట్ ఛాప్టర్" ను గురువారం ప్రారంభించారు. యూనివర్సిటీ సెమినార్ హాల్ లో ఏర్పాటు చేసిన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు హాజరై ఉపన్యసించారు. వీసీ మాట్లాడుతూ విద్యార్థులకు తరగతి గదిలోని పాఠ్యాంశాలతో పాటు విప్లవాత్మకంగా మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలని అన్నారు. విద్యార్థి దశలోనే జాతీయ, అంతర్జాతీయ సంస్థలతోను, ప్రముఖులతోను, ఆయా విభాగాల నిష్ణాతులతోను భాగస్వామ్యం కావాలని సూచించారు. ఇటువంటి కార్యక్రమాలకు స్టూడెంట్ క్లబ్స్, స్టూడెంట్ ఛాప్టర్స్ ఎంతో కీలక పాత్రను పోషిస్తాయని తెలియజేసారు. విద్యార్థులలో దాగిఉన్న ప్రతిభను వెలికితీయడానికి, శక్తిసామర్థ్యాలను పెంపొందించుకోవడానికి స్టూడెంట్ ఛాప్టర్స్ ఎంతో ఉపయోగపడతాయన్నారు. స్టూడెంట్ ఛాప్టర్స్ ద్వారా ఆయా విభాగాల్లోని జాతీయ సంస్థలతో భాగస్వామ్యం కావడం ద్వారా వాటి సహకారాలను, విజ్ఞానాన్ని అందుకోవచ్చునన్నారు. ఆయా సంస్థలతో సెమినార్లు, వెబినార్లు, ప్రాజెక్టులు వంటివి చేసేందుకు చక్కని అవకాశాలు ఉంటాయన్నారు. దీనిలో భాగంగా ఇన్స్టుమెంటేషన్ సొసైటి ఆఫ్ ఇండియాతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ డిపార్టమెంట్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్స్టుమెంటేషన్ ఇంజనీరింగ్ వారు భాగస్వామ్యం కావడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి చక్కని మార్గనిర్దేశం చేస్తున్న ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్, జె.హనుమంతులను వీసీ అభినందించారు. తరువాత ఇన్స్టుమెంటేషన్ సొసైటి ఆఫ్ ఇండియా (ఐ.ఎస్.ఓ.ఐ) ఎగ్జిక్యూటివ్ మెంబర్ కిన్నెర కిరణ్ మాట్లాడుతూ ఇన్స్టుమెంటేషన్ సొసైటి ఆఫ్ ఇండియా ద్వారా నిర్వహిస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ స్టూడెంట్ ఛాప్టర్ విద్యార్థులకు ఐ.ఎస్.ఓ.ఐ ద్వారా ఎటువంటి అవకాశాలు లభిస్తాయనే అంశాలను తెలియజేసారు. అనంతరం నిర్వహకులు అతిథులను సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

## నన్నయలో ఇంక్యూబేషన్ సెంటర్ ఏర్పాటు

**16.07.22 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో విద్యార్థుల ప్రయోజనార్థమై ఇంక్యూబేషన్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఈసీ హాల్ లో శనివారం విశ్వ విద్యాలయ అధికారులతో వీసీ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు ఇండస్ట్రీయల్ కొలాబిరేషన్ కు అధిక ప్రాధన్యత నిస్తున్నాయని అన్నారు. ఈ క్రమంలో ఇన్ఫోలోబ్ సోల్యూషన్స్ ఇండియ ప్రైవేట్ లిమిటెడ్ ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంతో కలిసి పని చేయాడానికి ముందుకు వచ్చిందన్నారు. ఇన్ఫోలోబ్ తో విశ్వవిద్యాలయంలో ఇంక్యూబేషన్ సెంటర్ ఏర్పాటును ఏర్పాటు చేసి ఇంజనీరింగ్ విద్యార్థులతో పాటు మిగిలిన విభాగాల విద్యార్థులకు అవకాశాలు కల్పించే ప్రతిపాదనలను సిద్ధం చేసారన్నారు. క్లవ్డ్ బేసిడ్ సాఫ్ట్ వేర్స్, లైవ్ ప్రోజెక్టులు వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఉమ్మడి గోదావరి జిల్లాలకు తలమానికంగా సెంటర్ ను అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. నైపుణ్యాలను పెంపొందించి 30 శాతం ఉద్యోగాలను విశ్వవిద్యాలయ విద్యార్థులకు కేటాయిస్తారని తెలిపారు. ఈ సాఫ్ట్ వేర్ సంస్థలో అధ్యాపకులకు కూడా అవకాశాన్ని కల్పించాలని వీసీ సూచించారు. ఇన్ఫోలోబ్ సోల్యూషన్స్ ఇండియ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ సత్యేంద్ర పసలపూడి మాట్లాడుతూ వీసీ జగన్నాథరావు నాయకత్వంలో నన్నయ విశ్వవిద్యాల యంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు జరి గాయని అభినందించారు. దీనిలో భాగంగా ఇంక్యూ బేషన్ సెంటర్ అవకాశం తమ సంస్థకు లభించడం హర్ష నీయమని అన్నారు. విద్యార్థులతో పాటు అధ్యాపకు లకు లైవ్ ప్రాజెక్టులపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. విశ్వవిద్యాలయ అధికారుల సహకారంతో త్వరలోనే కార్యరూపం దాల్చే ప్రయత్నం చేస్తామని తెలియజేసారు. విద్యార్థుల ప్రయోజనం, సంస్థల అభివృద్ధి, దృశ్య ఇన్ఫోలోబ్ సోల్యూషన్స్ ఇండియ ప్రైవేట్ లిమిటెడ్ తో ఎంవోయు కుదుర్చు కునేందుకు సూత్రప్రాయంగా విశ్వ విద్యాలయ అధి కారులు ఆమో దాన్ని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో హెచ్.ఆర్. రాజ్ కుమార్, కళాశాల అసోసియేషన్ నాయకులు మహ్మద్ హబీబ్ బాషా, రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, డీన్ అకడమి అఫైర్స్ ఆచార్య పి.సురేష్ వర్మ, ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి, ఈసీ మెంబర్లు ఆచార్య కె.శ్రీరమేష్, డా.బి.జగన్మోహన రెడ్డి, డా.బి.కెజియారాణి, డా.పి.వెంక టేశ్వరరావు, డా.పి.విజయనిర్మల, ఆచార్య వై.శ్రీనివాస రావు, డా.ఉమామహేశ్వరి, విభాగాధ్యాపకులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న వీసీ జగన్నాథరావు

## క్వాంటీమ్ ఫిజిక్స్ అలూమ్ని లోగో ఆవిష్కరించిన వీసీ

**16.07.22 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ, క్వాంటీమ్ ఫిజిక్స్ అలూమ్ని అసోసియేషన్ లోగోను వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ఆవిష్కరించారు. శనివారం యూనివర్సిటీలో ఫిజిక్స్ విభాగ పూర్వ విద్యార్థుల సంఘం క్వాంటీమ్ ఫిజిక్స్ అలుమ్ని లోగోను వీసీ ఆవిష్కరించి వివరాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వీసీ జగన్నాథరావు మాట్లాడుతూ విశ్వవిద్యాలయ అభివృద్ధిలో అలుమ్ని కీలక పాత్రను పోషించాలని అన్నారు. ఫిజిక్స్ విభాగానికి చెందిన పూర్వవిద్యార్థులు ప్రస్తుత విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలను చూపించే మార్గదర్శకులుగా ఉండాలని తెలిపారు. అన్ని విభాగాలతో ఫిజిక్స్ కు సంబంధాలు ఉంటాయని దానిని అవకాశంగా తీసుకొని ఫిజిక్స్‌లో విద్యార్థులు రాణించాలని ఉన్నత అవకాశాలను అందిపుచ్చుకోవాలని తెలియజేసారు. ఫిజిక్స్ కష్టమైన సబ్జెక్ అయినప్పటికి మంచి అవకాశాలు ఉంటాయని విశ్వవిద్యాలయ విద్యార్థులు వాటిని అందిపుచ్చు కోవాలన్నారు. క్వాంటీమ్ ఫిజిక్స్ అలూమ్ని అసోసియేషన్ ను కార్యక్రమాలకు సహకరిస్తున్న స్పృహ సైకాలజీ అలూమ్ని అసోసియేషన్ ప్రెసిడెంట్ సుంకర నాగేంద్రకిషోర్ ను అభినందించారు. క్వాంటీమ్ ఫిజిక్స్ అలూమ్ని అసోసియేషన్ ఎక్సిక్యూటీవ్ మెంబర్స్ ఎం.దుర్గా గణేష్, టి.కార్తీక్ సాయిరాం, కె.నాగలక్ష్మీ, ఇ.ఎస్.ఎస్.ఎల్.ప్రశాంతి, బి.అగర్వాల్, టి.వెంకటతేజ, ఎం.వి.ఎం.టి. నాయుడు, టి.నాగ వెంకటదుర్గ, టి.సుమన్, కె.నవ్య, ఎస్.శివకృష్ణ, ఇ.దేవి లను అభినందిం చారు. అలాగే అడ్వైజర్స్ డా.వై.సుష్మప్రియ, కోర్స్ కోఆర్డినేటర్ డా.ఎస్.రాజ్యలక్ష్మి, వి.రాజశేఖర్, బి.వి.వంశీకృష్ణ, ఎస్.నాగేంద్రకిషోర్ లు చక్కని మార్గనిర్దేశం చేయాలన్నారు. విశ్వవిద్యాలయ అధికారులను అలుమ్ని సభ్యులు సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఓ.ఎస్.డి.ఆచార్య.ఎస్.టేకి, ఈసీ మెంబర్ డా.బి.జగన్మోహనరెడ్డి, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల, కోర్స్ కోఅర్డినేటర్ డా.ఎస్ రాజ్యలక్ష్మి, డా.వై.సుష్మప్రియ, వి.రాజశేఖర్, బి.వి.వంశికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



క్వాంటీమ్ లోగోను ఆవిష్కరిస్తున్న వీసీ జగన్నాథరావు

## సంపాదకీయం



# ఏడో చేప

అనగనగా ఒక రాజు. ఆ రాజ్యంలో ఓ పేదరాశి పెద్దమ్మ. ఆమెకు ఏడుగురు కొడుకులు. ఏడుగురు వేటకు వెళ్ళి ఏడుచేపలు తెచ్చారు.ఎండ బెట్టారు.ఒక చేప ఎండలేదు.చేపా చేపా నువ్వు ఎందుకు ఎండలేదని ఆ చేపను అడిగారు... ఇది కథ.

ఈ కథ తెలియని తెలుగువారుండరు. కథ చెప్పమంటే అందరూ చెప్పే మొదటి కథ ఇదే. సృష్టించిన రచయిత ఎవరో తెలియదు. ఎందుకంటే ఇది ఇప్పటి కథ కాదు కాబట్టి. రెండవది రాజు కొడుకులు వేటకెళ్లి చేపలు తెచ్చినట్లుగా కథ మారిపోయింది. రాజు కొడుకులు అడవికెళ్లి ప్రజల్ని బాధించే పులులనో సింహాలనో వేటాడాలి. లేదంటే ఆహారం కోసం అడవి పందులనో దుప్పులనో వేటాడాలి. రాజు కొడుకులు బోదుల్లో కాలువల్లో చేపలు వేటాడతారా... అనేది నా అనుమానం. అందువల్ల పేదరాశి పెద్దమ్మ కొడుకులేమో. పోనీలెండి.ఎవరైతే నేమి. ఎందుకు ఎండలేదు చేప అని అడిగితే అది కారణం చెప్పింది. అలా ఒక్కొక్కరిని అడుగుతూ వెళ్తుంటే తాము కాదు మరొకరు కారణం అని చెబుతున్నారు. చివరికి చీమ మాత్రం "నా పుట్టలో వేలు పెడితే కుట్టనా" అంది. బహుశా ఈ లిస్టులో నిజాయితీగా ఒప్పుకున్నది చీమ మాత్రమే.

చీమ చెప్పదు.చేస్తుంది.అది శ్రమజీవికి సంకేతం. చెప్పాల్సి వస్తే నిజాయితీగా చెబుతుంది. నిజాయితీగా ఒప్పుకోవడం అనే సందేశాన్ని ఇవ్వటమే కథ అసలు ఉద్దేశం.

అవధాని కడిమిళ్ళ కవిగారు "ఏడవ చేప" అని ఒక పద్య కావ్యమే రాశారు. ఏడు చేపలు సప్త వ్యసనాలకు సంకేతం. ఆ వ్యసనాల్లో ఏడవది కామం. అంటే కోరిక. అది ఎండితే తక్కినవన్నీ చక్కబడినట్లేనని ఆయన ఉద్దేశం. నిజమే కదా! కోరిక అనేది పోతే అన్ని వైరాగ్యాలు పోయినట్లే. నిష్కామ యోగంలో ఉండమని. అలా నిష్కామ యోగంలో జీవించగలిగితే, ఏది కోరకుండా ఉండగలిగితే, ఆశించకుండా మనగలిగితే ఫలితం భగవంతునిదౌతుంది. పని మాత్రమే నీది. ఫలితం భగవంతునికి వదలమని.

ఇంత తాత్వికమైన సందేశం అంతర్లీనంగా ఆ కథలో దాక్కొని ఉండటం విశేషమే. నిష్కామ యోగంతో పాటు నిజాయితీ గురించి సందేశం ఉండబట్టే కథ తరతరాలుగా ఇంత గొప్పగా కొనసాగుతుంది. చిన్న కథలో ఇంత గొప్ప సందేశం ఉంది. బహుశా అల్పాక్షరాల్లో అనల్పార్థం అంటే ఇదేనేమో కూడా. ఏదేమైనా తెలుగు కథకు ఉన్న శక్తి అంత గొప్పది.

– డా.తలారి వాసు

# విద్యార్థులు సృజనాత్మకతను పెంచుకోవాలి



విద్యార్థి దశలో సృజనాత్మకతను పెంచుకోవడానికి , పాఠ్యాంశాలను ఆవిష్కరణ రూపంలో సమాజానికి అందించడానికి స్టూడెంట్ క్లబ్స్ దోహపడతాయని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు అన్నారు . ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఈసీ హాల్ లో యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ స్టూడెంట్ క్లబ్స్ నిర్వాహకులతో వీసీ అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ విద్యార్థులు క్లబ్ ద్వారా నూతన ఆలోచనలతో నూతన ఆవిష్కరణలకు పాటుపడతారన్నారు. అధ్యాపకులు విద్యార్థులకు అవసరమైన అవగాహన కల్పిస్తూ వారికి మార్గనిర్దేశం చేయాలన్నారు. తరగతి గదులలో నేర్పిన పాఠ్యాంశాలను సమాజంలో నూతన ఆవిష్కరణలుగా అందించేందుకు ప్రయత్నించాలన్నారు. సమాజ హితమైన ఉత్తమ యువ శాస్త్రవేత్తలు గా విద్యార్థులను తీర్చిదిద్దే బాధ్యత అధ్యాపకుల పై ఉందన్నారు. దానికి స్టూడెంట్ క్లబ్స్ వేదికలు అవుతాయన్నారు. స్టూడెంట్ క్లబ్స్ లోని సభ్యులు ఎంతో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ, నూతన ఆవిష్కరణలకు పూనుకోవాలన్నారు. తరువాత కాలేజ్ ప్రిన్సిపాల్ డా.వి.పెర్సిస్ మాట్లాడుతూ ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ప్రోత్సహంతో ఆరు స్టూడెంట్ క్లబ్స్ ను ప్రారంభించామని చెప్పారు. బిట్ క్లబ్, నిర్మాణ్ క్లబ్, యాంత్రిక్ క్లబ్, రైజ్ క్లబ్, విక్టర్ క్లబ్, ఇన్స్ట్రుమెంట్ గేమి క్లబ్ వంటి క్లబ్ ల ద్వారా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ లో పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని తెలిపారు. ఇటీవల క్లబ్ ల ద్వారా నిర్వహించిన కార్యక్రమాలను నివేదిక రూపంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, స్టూడెంట్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# గూడెం ఫార్మసీ వినూత్న కార్యక్రమం

**16.07.22 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ యూనివర్శిటీ తాడేపల్లిగూడెం, ఫార్మసీ విభాగం, మీ రెక్కలను విస్తరించు అనే థీమ్ తో "మీ ఆలోచనలను వ్యక్త పరచండి" అనే వినూత్న కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మన ఆలోచనలను వ్యక్తపరచడం వల్ల చాలా ఎక్కువ ప్రయోజనాలు లభిస్తాయి. మన భావోద్వేగాలను వ్యక్తపరచడంలో విఫలమైనప్పుడు, మన మెదడు తరచుగా ఫైట్-లేదా-ఫ్లైట్ స్థితికి వెళ్లవచ్చు. ఇది ఒత్తిడికి శారీరక ప్రతిచర్య, ఇది మన శరీరమంతా సంఘటనల గొలుసును ఏర్పాటు చేస్తుంది. అన్ని వర్గాలలోని చాలా మంది విద్యార్థులు గందరగోళ మానసిక స్థితితో వారి జీవితంలో అనేక అడ్డంకులు మరియు కష్టాలను ఎదుర్కోవచ్చు, కాబట్టి వారి ఆలోచనలను వ్యక్తపరచడం ద్వారా అతను తన/ఆమె జీవితంలో స్థిరపడేందుకు సరైన మార్గాన్ని ఎంచుకుని ముందుకి సాగడానికి ఇది సరైన వేదిక. ఈ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ కె. శ్రీరమేష్, ఫార్మసీ విభాగం కోర్సు కోఆర్డినేటర్ డాక్టర్ హీరా బట్టు మరియు డాక్టర్ సురేంద్ర బాబు, శ్రీ కె. నిత్యానంద్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. విద్యార్థులందరూ చురుకుగా పాల్గొని మంచి సమాజం కోసం తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు



# 27న నన్నయలో జాతీయ స్థాయి ఫిజిక్స్ పరీక్ష

## బ్రోచర్ ఆవిష్కరించిన వీసీ జగన్నాథరావు

**15.07.22 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్టుమెంట్ ఆఫ్ ఫిజిక్స్ ఆధ్వర్యంలో ఈ నెల 27న నేషనల్ అన్వేషిక ఎక్స్పరిమెంటల్ స్కిల్ టెస్ట్ (ఎన్.ఎ.ఇ.ఎస్.టి - 2022) నిర్వహిస్తున్నామని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు తెలిపారు. శుక్రవారం యూనివర్సిటీలో దీనికి సంబంధించిన బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించి వివరాలను తెలియజేసారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ మరియు క్వాంటీమ్ ఫిజిక్స్ అలుమ్ని అసోసియేషన్ సహకారంతో ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 27వ తేదిన ఎన్.ఎ.ఇ.ఎస్.టి - 2022 నిర్వహిస్తున్నామన్నారు. ఉమ్మడి గోదావరి జిల్లాల పరిధిలోని 9వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు జూనియర్ లెవిల్, డిగ్రీ పీజీ విద్యార్థులు సీనియర్ లెవిల్ కేటగిరిలలో పరీక్షలు నిర్వహిస్తారని చెప్పారు. విశ్వవిద్యాలయంలో 27వ తేదిన స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తారని దీనిలో ప్రతిభ కనపరచిన విద్యార్థులు రాష్ట్ర స్థాయి ప్రిలిమ్స్ పరీక్షలకు ఎంపికవుతారని తెలిపారు. విశ్వవిద్యాలయ స్థాయిలో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేస్తారన్నారు. ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ ఆంధ్రప్రదేశ్ ఈసీ మెంబర్, రిజినల్ కోఆర్టినేటర్ డా.ఎస్.రాజ్యలక్ష్మి ఎన్.ఎ.ఇ.ఎస్.టి - 2022 కు కన్వీనర్ గా వ్యవహరిస్తున్నారని తెలిపారు. మరిన్ని వివరాలకు, రిజిస్ట్రేషన్ కొరకు 9290402635, srl.phy@aknu.edu.inను సంప్రదించాలన్నారు.




నేషనల్ ఎగ్జామ్ బ్రోచర్ ఆవిష్కరిస్తున్న వీసీ జగన్నాథరావు

### 16న క్వాంటీమ్ ఫిజిక్స్ అలూమ్ని గెస్ట్ లెక్చర్


నేడు డిపార్టమెంట్ ఆఫ్ ఫిజిక్స్ విద్యార్థులకు భవిష్యత్ అవకాశాలపై గెస్ట్ లెక్చర్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని వీసీ తెలిపారు. ఫిజిక్స్ విభాగంలో చదువుకొని ఉన్నత సంస్థలలో పరిశోధనలు చేస్తున్న అభ్యర్థులచే అతిథి ఉపన్యాసం ఉంటుందన్నారు. ఫిజిక్స్ విభాగ పూర్వ విద్యార్థులు ఐ.ఐ.టి గోహతి లో పరిశోధన చేస్తున్న ఎం.దుర్గాగణేష్, వికాస డిగ్రీ కాలేజ్ ఫిజిక్స్ లెక్చలర్ టి.కార్తిక్ సాయిరాం లు అతిథి ఉపన్యాసాలి స్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల, కోర్స్ కోఅర్డినేటర్ డా.ఎస్ రాజ్యలక్ష్మి, డా.వై.సుష్మప్రియ, వి.రాజశేఖర్, బి.వి.వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దయానంద దిగ్విజయం పుస్తకాన్ని ఆవిష్కరించిన వీసీ




పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వీసీ జగన్నాథరావు

**14.07.22 (మీడియాసెల్)** ఉత్తర భారత దేశ రాష్ట్రాలలో ప్రసిద్ధి పొందిన 'దయానంద దిగ్విజయం' అనే సంస్కృత కావ్య తెలుగు అనువాద గ్రంథాన్ని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ఆవిష్కరించారు. గురువారం యూనివర్సిటీ నన్నయభారతి, నన్నయ అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో వీసీ ఆచార్య జగన్నాథరావు దయానంద దిగ్విజయమ్ పుస్తకాన్ని ఆవిష్కరించి వివరాలను తెలియజేసారు. దయానంద దిగ్విజయం అనే సంస్కృత కావ్యం క్రీ.శ. 1881లో బదాయా జిల్లాలోని చంద్రనగర్ గ్రామంలో జన్మించిన అఖిలానంద శర్మ అనే కవి పండితులు రచించారని అన్నారు. 1971 లో ప్రథమంగా ముద్రింపబడిన ఈ సంస్కృత కావ్యాన్ని తెలుగువారికి అందించిన వారు డాక్టర్ పాలకోడేటి జగన్నాథరావు అని తెలిపారు. వీరు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చదువుకొని కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో పిహెచ్.డి. పరిశోధన చేసి రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ కళాశాలలో తెలుగు ఉపన్యాసకులుగా సేవలందిం చారని చెప్పారు. 1824లో జన్మించి 1883 వరకు ఉత్తర భారతదేశం అంతటా పర్యటించి వేద ధర్మ ప్రచార ఉద్యమాన్ని నిర్వహించిన దయానంద సరస్వతి విజయగాథలను వర్ణించిన ఈ కావ్యం శాస్త్రీయంగా చారిత్రక కావ్యమని అభివర్ణిం చారు. చక్కని శైలిలో తెలుగులో అనువదిం పబడిన ఈ పుస్తకం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నన్నయభారతి దాతల గ్రంథాలయంలో అందు బాటులో ఉంటుందని తెలిపారు. తెలుగుశాఖ విద్యార్థులతో పాటు సంస్కృతి, సాహిత్యాలపై ఆసక్తి ఉన్నవారంతా పుస్తకాన్ని చదవాలని సూచించారు. సంస్కృత మహాకావ్యాన్ని తెలుగువారికి అందించిన అనువాదకర్త పాలకోడేటి జగన్నాథరావును, విశ్వవిద్యాలయంలో చక్కని కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన నన్నయభారతి డోనేటెడ్ బుక్స్ వింగ్ కోఆర్డినేటర్ డా.తలారివాసు ను వీసీ జగన్నాథరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో చిలకమర్తి మనుమలు పెరుమాళ్ళ రఘునాథ్, తెలుగుశాఖ అధ్యక్షులు డా.కె.వి.ఎన్.డి.వరప్రసాద్, నన్నయ భారతి, నన్నయఅధ్యయన కేంద్రం ఫ్యాకల్టీ అసోసియేట్ డా.కె.రాజరాజేశ్వరిదేవి తదితరులు పాల్గొన్నారు.




## మంచిమాట

సంతృప్తి అనేది మనిషికి నిజమైన సంపద. ఇక భోగాలు,విలాసాలు అంటారా.. అవి కృత్రిమమైన దారిద్ర్యం లాంటివి.

- సోక్రటీస్

## పుస్తకం




# దయానంద దిగ్విజయమ్

దయానంద దిగ్విజయం అనే సంస్కృత కావ్యం క్రీ.శ. 1881లో బదాయా జిల్లాలోని చంద్ర నగర్ గ్రామంలో జన్మించిన అఖిలానంద శర్మ అనే కవి పండితులు రచించారు. 1971 లో ప్రథమంగా ముద్రింపబడిన ఈ సంస్కృత కావ్యం చతుర్వేద పారంగతుడు వేద భాష్య కర్త వేద ధర్మేంద్ర ప్రతివాద భయంకరుడు, మూఢాచార నివర్తకుడు, సంఘసంస్కర్త, అన్నింటిని మించి భారతదేశం అంతా ఆర్య సమాజ సంస్థపకులుగా జగద్విఖ్యాతినొందిన దయానంద సరస్వతి జీవన గాథను ఇరువది ఒక్క సర్గలుగా రెండు వేల మూడు వందల శ్లోకాలలో సమగ్రంగా వర్ణించిన మహాకావ్యం. ఉత్తర భారత దేశ రాష్ట్రాలలో ప్రసిద్ధి పొందిన ఈ సంస్కృత కావ్యాన్ని తెలుగువారికి అందించిన వారు డాక్టర్ పాలకోడేటి జగన్నాథ రావు గారు 1824లో జన్మించి 1883 వరకు ఉత్తర భారతదేశం అంతటా పర్యటించి వేద ధర్మ ప్రచార ఉద్యమాన్ని నిర్వహించిన దయానంద సరస్వతి విజయగాథలను వర్ణించిన ఈ కావ్యం శాస్త్రీయంగా చారిత్రక కావ్యమనే చెప్పాలి.

రాజు అయిన రాజ్యసంస్థాపకుడైన అతడు నిర్వహించేది ధర్మసంస్థాపనమే కాబట్టి అందుకొరకు చేసే యుద్ధం కూడా ధర్మసంస్థాపన కోసం. అటువంటి ధర్మవీరుడే కావ్యా నాయకుడు అవుతాడు.అటువంటి వ్యక్తి యొక్క చరిత్ర సర్వజనామోదమై, సర్వాదర్శకమై ఉత్తమ చారిత్రకమవుతుంది. దయానంద సరస్వతి కూడా భారతదేశంలో సంఘసంస్కరణ కోసం నిరంతరం ప్రతివాద భయంకరుడుగా సమాజాన్ని సంస్కరించటం కోసం ప్రతి వాద యుద్ధాలను చేసి చరిత్రలో గొప్ప వ్యక్తిగా ఉత్తమ పురుషునిగా సచ్చరిత్రను కలిగి ఉన్నాడు కాబట్టి ఈ కావ్యానికి ఆయన కావ్య నాయక యోగ్యతను పొందాడు.

ఈ సంస్కృత మహాకావ్యం యొక్క అనువాదకర్త డాక్టర్ పాలకోడేటి జగన్నాథ రావు గారు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో చదువుకొని కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో పిహెచ్.డి. పరిశోధన చేసి రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ కళాశాలలో తెలుగు ఉపన్యాసకులుగా సేవలందించారు. ఇప్పటికి పది గ్రంథాలను రచించి ప్రచురించారు. ప్రస్తుతం రాజమహేంద్రవరం విరించి ఆశ్రమంలో ఉంటున్నారు. వేదసాహిత్యంలోని అనేకమైన విషయాలపై వ్యాసాలను రచిస్తూ ప్రస్తుతం 10,000 శ్లోకాలు కలిగిన కాళహస్తి స్థల పురాణం తెలుగులో రచించే పనిలో నిమగ్నమైన గొప్ప సాహితీ కృషీవలురు. వారి దయానంద




దిగ్విజయం ద్వారా వారి అనువాదంలోని తెలుగు రచన అందాలను మనం గమనించవచ్చు.

– పోతుల శివాజీ
పరిశోధక విద్యార్థి, అనూర్.

# నూతన మార్గదర్శకాలను పాటించండి

## రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్



**13.07.22 (మీడియాసెల్)** ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయర్ ఎడ్యుకేషన్ జారీ చేసిన నూతన మార్గదర్శకాలను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అనుబంధ డిగ్రీ కళాశాలలు తప్పనిసరిగా పాటించాలని రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ అన్నారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు ఆదేశాల ప్రకారం మంగళవారం ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలతో ఆన్లైన్ సమావేశాన్ని నిర్వహించారు. యూనివర్సిటీ కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ డా.పి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య పి.సురేష్ వర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయర్ ఎడ్యుకేషన్ జారీ చేసిన మార్గదర్శకాలను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అనుబంధ డిగ్రీ కళాశాలలు పాటించాలని తెలిపారు. వాటిలో ప్రధానంగా యాప్షి ఆధ్వర్యంలో జరుగుతున్న లెర్నింగ్ మేనేజ్మెంట్ సిస్టమ్ లో అన్ని డిగ్రీ కళాశాలల విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని చెప్పారు. డిగ్రీ విద్యార్థులచే కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్, ఇంటెన్షిప్, ప్రోజెక్ట్ వర్క్ వంటివి పూర్తి చేయించాలని ఆదేశించారు. అలాగే అన్ని కళాశాలలు ఎఫిలియేషన్ అప్లికేషన్ లను ఆన్లైన్ లో యాప్షి ఎఫిలియేషన్ పోర్టల్ లో గడువులోపు సబ్మిట్ చేయాలని తెలిపారు. వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు ఆదేశాలను అనుసరించి అన్ని అనుబంధ కళాశాలలతో ఆన్లైన్ సమావేశాన్ని నిర్వహించామని, అనుబంధ కళాశాలలు యూనివర్సిటీ సీడీసీ, అకడమిక్ అఫైర్స్ కార్యాలయాలతో అందుబాటులో ఉంటూ నూతన మార్గదర్శకాలను పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి, డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య పి.సురేష్ వర్మ, యూనివర్సిటీ కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ డీన్ డా.పి.వెంకటేశ్వరరావు, ఫ్యాకల్టీ అసోసియేట్లు డా.పి.రాజశేఖర్, డా.కీర్తి మరీట, డా.సుష్మప్రియ తదితరులు పాల్గొన్నారు.

# వరద భాదితులకు సేవలందించండి

## ఎన్.ఎస్.ఎస్‌కు వీసీ జగన్నాథరావు పిలుపు




**16.07.22 (మీడియాసెల్)** గోదావరికి వరదలు మరింత పెరుగుతున్న నేపథ్యంలో ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం పరిధిలో 290 ఎన్.ఎస్.ఎస్ యూనిట్లు వరద భాదితులకు సేవలందిరాలని వీసీ ఆచార్య మొక్కా జగన్నాథరావు పిలుపు నిచ్చారు. దీనికి సంబంధించిన వివరాలను శుక్రవారం యూనివర్సిటీ ఎన్.ఎస్.ఎస్ కోఆర్డినేటర్ డా.బి.కెజియారాణికి తెలియ జేసారు. విశ్వవిద్యాలయం నుండి అన్ని ఎన్.ఎస్.ఎస్ యూనిట్లుకు ఆన్లైన్ మాధ్యమాల ద్వారా పలు సూచనలను అందించారు. అఖండ గోదావరి తీవ్రరూపం దాల్చి మూడవ ప్రమాద హెచ్చరిక స్థాయిలో ప్రవహిస్తున్న నేపథ్యంలో సామాజిక బాధ్యతగా విశ్వవిద్యాల యం పరిధిలోని 290 ఎన్.ఎస్.ఎస్ యూనిట్లు సహాయ కార్యక్రమాల్లో చురగ్గా పాల్గొనాలని ఆదేశించారు. ఆయా జిల్లాల్లోని పోలీసు, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులకు సహకారులగా ఉంటూ వారి సూచనల మేరకు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలన్నారు. అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కాకినాడ, ఏలూరు, అల్లూరి జిల్లాలోని వరద సంబంధింత కార్యక్రమాలలో ఎన్.ఎస్.ఎస్ పీఓ లు, వాలంటీర్లు సేవలందించాలని తెలిపారు. వరద ప్రాంతాల్లోని ప్రజలను అప్రమత్తం చేయడం, ముంపు ప్రాంతాల్లోని ఏజెన్సీ, లంక, గ్రామీణ ప్రజలను పునరావాస కేంద్రాలను తరలించడం, పునరావాస కేంద్రాల వద్ద ఏర్పాట్లు, ఆహార పంపిణి కార్యక్రమాలు, పారిశుధ్యం, కంట్రోల్ రూమ్ వంటి ప్రదేశాలలో సంబంధింత అధికారుల సూచనల మేరకు సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు అందరూ అప్రమత్తంగా ఉంటూ సేవా కార్యక్రమాలు అందించాలని తెలియజేశారు.

# నన్నయకు ప్రముఖుల ఫోటోలు బహూకరణ



డా.తలారివాసుకు దేశభక్తుల ఫోటోలను అందిజేస్తున్న డా.గుప్తా

**15.07.22 (మీడియాసెల్)** ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలోని నన్నయభారతి, నన్నయ అధ్యయన కేంద్రాలకు రాజమండ్రి ప్రింటోనికా వారు గోదావరి జిల్లాల్లోని ప్రముఖ దేశభక్తులు, రచయితల ఫోటోలను బహుకరించారు. శుక్రవారం విశ్వవిద్యాలయంలోని ప్రింటోనికా వారు, డా.సి.హెచ్.ఎమ్.గుప్తా నన్నయభారతి, నన్నయ అధ్యాయన కేంద్రాల కోఆర్డినేటర్ డా.తలారివాసుకు ఎనిమిది ఫోటోలను అందజేసారు. ఈ ఫోటోలలో పెనుగొండ వాసవీ కన్యకాపరమేశ్వరి దేవస్థానం, మధురకవి నాళం కృష్ణారావు, ఆంధ్రదీపిక నిఘంటుకర్త మామిడి వెంకటార్యులు,రచయిత్రి ఊటుకూరి లక్ష్మీకాంతమ్మ,స్వాతంత్ర్య సమర యోధులు బత్తుల కామాక్షమ్మ, నాళంరామలింగయ్య, మహాదాత పందిరి మహదేవుడు, దేవత శ్రీరామ్మూర్తి ఫోటోలను చక్కగా ఫ్రేమ్ చేయించి బహూకరించారు. విశ్వవిద్యాలయానికి ఫోటోలు బహుకరించిన డా.సి.హెచ్.ఎమ్.గుప్తా ను వీసీ జగన్నాథరావు, రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్ అభినందించారు. గోదావరి జిల్లాల విశ్వవిద్యాలయమైన ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అభివృద్ధిలో గోదావరి వాసులంతా భాగస్వామ్యం కావాలని వీసీ సూచించారు. ఈ కార్యక్రమానికి ప్రోత్సాహమందించిన స్టూడెంట్ అఫైర్స్ డీన్ డా.ఎన్.ఉదయభాస్కర్, ఫ్యాకల్టీ అసోసియేట్ డా.కె.రాజ రాజేశ్వరిదేవి పాల్గొన్నారు.

# ఓ.ఎన్.జి.సి ఈ.డిని కలిసిన నన్నయ అధికారులు



**14.07.22 (మీడియాసెల్)** అయిల్ అండ్ నాచురల్ గ్యాస్ కార్పోరేషన్(ఓ.ఎన్.జి.సి) లిమిటెడ్ రాజమండ్రి అసెట్ ఎక్జిక్యూటీవ్ డైరెక్టర్ – అసెట్ మేనేజర్ అమిత్ నారాయణ్ ను ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అధికారులు మర్యాదపూర్వకంగా కలిసారు. విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య మొక్కా జగన్నాథరావు సూచన మేరకు బుధవారం ఓ.ఎస్.డి ఆచార్య ఎస్.టేకి, జియోలజీ విభాగాధిపతి డా.కె.నూకరత్నం, ఆచార్య వై.శ్రీనివాసరావు ఎక్జిక్యూటీవ్ డైరెక్టర్ – అసెట్ మేనేజర్ అమిత్ నారాయణ్ ను కలిసారు. వీసీ జగన్నాథరావు నాయకత్వంలో విశ్వవిద్యాలయంలో ఇటీవల సాధించిన అభివృద్ధి అంశాలను అమిత్ నారాయణ్ కు వివరించారు. ఈ సందర్భంగా ఓ.ఎస్.డి. ఆచార్య ఎస్.టేకి మాట్లాడుతూ విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు పరస్పరం కలిసి పని చేయడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయనే వీసీ ఆలోచనలను అమిత్ నారాయణ్ కు తెలియజేసారు. అవగాహన ఒప్పందాలతో విశ్వవిద్యాలయాలు, పరిశ్రమలు భాగస్వామ్యం కావడం ద్వారా విద్యార్థులకు, విశ్వవిద్యాలయానికి, సంస్థలకు ఎంతో ప్రయోజనం చేకురుతుందని చెప్పారు. విశ్వవిద్యాలయాన్ని సందర్శించాలని ఆయనను ఆహ్వానించారు. ఈ సందర్భంగా అమిత్ నారాయణ్ మాట్లాడుతూ వీసీ జగన్నాథరావు ఆహ్వానానికి కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే విశ్వవిద్యాలయాన్ని సందర్శించి విశ్వవిద్యాలయ అధికారులతో, అధ్యాపకులతో భేటీ అవుతానని తెలియజేసారు.